# SRNK GOVERNMENT DEGREE COLLEGE
# BANSWADA

## DIST. KAMAREDDY- 503187
## (NAAC ACCREDITED WITH 'B' GRADE)

# TWO DAY
# WORKSHOP
## ON
# "ADVANCES IN CANCER BIOLOGY"

## ON: 21st & 22nd MARCH 2018.
## VENUE: SEMINAR HALL, SRNK GDC,
## BANSWADA.



















Two Day National level work shop organised by Department of Zoology on March 21st and 22nd 2018

PRINCIPAL
SR.N.K. Govt. Degree College
BANSWADA-503 187

ఈనాడు
కామారెడ్డి
గురువారం 22 మార్చి 2018 16 పేజీలు

# క్యాన్సర్ నిర్మూలనకు ఆధునిక పద్ధతులు

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: క్యాన్సర్ నిర్మూలనకు ఆధునిక పద్ధతులు వస్తున్నాయని, జన్యు థెరపీ, టార్గెట్ థెరపీ వంటివి ఎంతో ఉపయోగకరమైనవని శాస్త్రవేత్తలు రీటా ముల్తేకర్, శర్మిలా అవధూత్‌లు అన్నారు. జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ వ్యాధి నిర్మూలనలో కొత్త పద్ధతులు అనే అంశంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్యాన్సర్‌కు పాత పద్ధతిలో చికిత్సలు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం కొత్త పద్ధతులైన జన్యు థెరపీ, టార్గెట్ థెరపీలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు పరిశోధనాపరంగా ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. మూలకణాల వినియోగంలో జరిగే క్యాన్సర్ చికిత్సల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డీఎస్ఏ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త మురళీధరన్, సంజీవ్ వాగ్మరే, ప్రధానాచార్యులు రామసుబ్బారెడ్డి, అలీంఖాన్, విద్యావతి, అరుణ, దేవీదాస్, కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ వ్యాధిపై మాట్లాడుతున్న శాస్త్రవేత్త రీటా ముల్తేకర్, హాజరైన విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కామారెడ్డి
16
గురువారం 22 మార్చి 2018

బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 36.0 ; కనిష్ఠం 21.0

## జన్యుథెరపీ, టార్గెట్ థెరపీ విధానంతో

# క్యాన్సర్ వ్యాధి నివారణకు చికిత్సలు

» హైదరాబాద్ డీఎస్ఏ పరిశోధకుడు డాక్టర్ మురళీధరన్ భాష్యం

బాన్సువాడ, మార్చి 21: క్యాన్సర్ వ్యాధి నివారణకు నూతన విధానంలోని జన్యుథెరపీ, టార్గెట్ థెరపీతో చికిత్సలు చేపట్టవచ్చని, దీంతో క్యాన్సర్ వ్యాధి దూరం అవుతుందని హైదరాబాద్ డీఎస్ఏ పరిశోధకుడు డాక్టర్ మురళీధరన్ భాష్యం తెలిపారు. మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో బుధవారం క్యాన్సర్ వ్యాధి నూతన చికిత్సలపై రెండురోజుల పాటు విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పుణె నుంచి వచ్చిన రీటా ముల్తేకర్, ముంబాయి నుండి వచ్చిన షర్మిలా అవధూత్ బావిట్, ప్రముఖ శాస్త్రవేత్త సంజీవ్ దాగ్మారే వారు కూడా క్యాన్సర్ వ్యాధి చికిత్సలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీయూ ప్రొఫెసర్ ఆలీం ఖాన్, విద్యావతి, అరుణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ సుబ్బారెడ్డి, విద్యార్థులు, అధ్యాపక బృందం, గంగాధర్, దేవిదాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.